క్లుప్తంగా

వైభవంగా అప్పన్న నిత్యకల్యాణం



సింహాచలం: వరాహ లక్ష్మీనృసింహస్వామికి సోమవారం నిత్యక ల్యాణం వైభవంగా జరిగింది. ఆలయ కల్యాణమండపంలో వేదికపై స్వామివారి ఉత్సవమూర్తులు గోవింద రాజస్వామి, శ్రీదేవి, భూదేవిలను వేంజేపచేసి ఉదయం 9.30 గంటల నుంచి కల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, యజ్ఞోపవీతం , జీలకర్రబెల్లం, మాంగళ్యధారణ, తలంబ్రాలు తదితర ఘట్టాలతో కల్యాణం జరిపారు. ఉభయ దాతలకు స్వామివారి అక్షింతలు, ప్రసాదం, శేష వస్త్రాలను అందించారు.

20న జీడి మామిడి ఫలసాయానికి వేలం

సబ్బవరం: మండలంలోని లింగాలతిరుగుడులో వేంచేసిన సోమలింగేశ్వస్వామివారి దేవస్థానానికి చెందిన జీడి మామిడి తోట ఫలసాయం అనుభ వించుటకు టెండర్ కమ్ బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వాహణా ధికారి బి.మురళీకృష్ణ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. సర్వే నెం.79లో 3.50 ఎకరాల విస్తీర్ణం లోని జీడి మామిడి తోట ఫలసాయం ఏడాదికి గాను, సర్వే నెం.70/7, 70/11లలోని 3.60 ఎక రాల జీడి మామిడి తోట మూడేళ్ల కాలానికి హక్కుల కోసం ఈ వేలం పాట జరపనున్నట్లు పేర్కొన్నారు. ఈ వేలాన్ని దేవస్థానం వద్ద ఈ నెల 20న ఉదయం 10 గంటల నుంచి నిర్వహిస్తా మన్నారు. ఆసక్తిగల వారు రూ.5 వేలు ప్రథమ ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనవచ్చన్నారు.

విశేషంగా సుదర్శన నారసింహ హోమం



హోమం నిర్వహిస్తున్న పండితులు

సింహాచలం: 98వ వార్డు సింహపురికాలనీలో జరుగుతున్న సీతారామాలయ 22వ వార్షికో త్సవంలో భాగంగా సోమవారం సుదర్శన నారసింహ హోమాన్ని విశేషంగా నిర్వహిం చారు. ఆలయ ప్రాంగణంలో హోమగుండం వద్ద సుదర్శన పెరుమాళ్లని వేదికపై కొలువుం చారు. విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, మం డపారాధన, అగ్నిప్రతిష్ట, హోమం జరిపారు. శాస్త్రోక్తంగా పూర్ణాహుతి నిర్వహించారు. భక్తు లకు హోమ ప్రసాదాన్ని అందించారు. కాలనీ నివాసితులు, భక్తులు పాల్గొన్నారు.

ఉమాచంద్రమౌళీశ్వరుడికి పూజలు



సింహాచలం: అడవివరం లోని విజినిగిరిపాలెంలో ఉన్న ఉమాచంద్రమౌళీశ్వ రస్వామి ఆలయంలో సోమవారం స్వామికి విశేష అభిషేకాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామిని దర్శిం చుకున్నారు. ఆలయ అర్చకులు ద్వాదశి సోదరులు ఈ కార్యక్రమాలను నిర్వహించారు.

నేడు పరవాడలో పింఛన్‌దార్ల సమావేశం

పరవాడ: స్థానిక మరిడిమాంబ కల్యాణ మండ పంలో మంగళవారం ఉదయం 10 గంటలకు పింఛన్‌దార్ల సమావేశం నిర్వహించనున్నట్లు పింఛన్‌దార్ల సంఘ అధ్యక్షుడు ఆదిరెడ్డి సన్ని బాబు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. సమావేశానికి సభ్యులందరూ విధిగా హాజరు కావాలని కోరారు. మధ్యాహ్నం భోజన సదు పాయం కల్పించనున్నట్లు పేర్కొన్నారు.

డ్రగ్స్ అనర్థాలపై పోటీలు



విజేతలతో కళాశాల ప్రతినిధులు

పెందుర్తి: మాదక ద్రవ్యాలు-వినియోగం-అన ర్థాలు అనే అంశంపై స్థానిక ఆదర్శ్ డిగ్రీ కళాశా లలో సోమవారం చిత్రలేఖనం, వ్యాస రచన పోటీలు నిర్వహించారు. విద్యార్థులు తమ సృజ నాత్మకతకు పదును పెట్టారు. విజేతలకు కర స్పాండెంట్ టి.థియోఫిలాస్, ప్రిన్సిపాల్ ఎస్.ఇ. ఫ్లోరా చేతుల మీదుగా బహుతులు అందించారు. కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంట్లో చొరబడి.. పుస్తెలు చోరీ

పెందుర్తి: స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలోని నాయుడుతోట ప్రాంతంలో వరుసగా రెండో రోజూ దోపిడీ జరిగింది. ఇంట్లో చొరబడి, ఒం టరిగా ఉన్న మహిళపై దాడికి పాల్పడి, ఆమె మెడలో ఉన్న బంగారు పుస్తెలను దుండగుడు తెంచుకుపోయాడు. పోలీసుల కథనం ప్రకారం ..నాయుడుతోట సమీపంలోని సాయిమాధవ్‌న గర్‌లో బండారు శ్రీను, భవాని దంపతులు నివాసం ఉంటున్నారు. విధుల నిమిత్తం శ్రీను, పిల్లలు పాఠశాలకు సోమవారం ఉదయం వెళ్లి పోయారు. ఉదయం 10.30 గంటల సమయం లో ఆమె ఒంటరిగా ఉండగా, ఇంట్లోకి చొరబడిన దుండగుడు భవాని ముఖంపై స్ప్రే కొట్టి, ఆమె మెడలో గిల్ట్ తాడుతో ఉన్న 4 గ్రాముల బంగారు పుస్తెలను తెంచుకుపో యాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు క్రైం బ్రాంచ్ ఎస్ఐ సూరిబాబు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

రాచ్చెరువులో.. విస్తరణం



దశాబ్దాలుగా జిరాయితీ భూమిలో ఉన్న నివాసాల తొలగింపు

'అభివృద్ధికి మేం వ్యతిరేకం కాదు. కానీ అభివృద్ధి పేరిట రాజకీయం చేసి, మా బతుకులు రోడ్డున పడేస్తే సహించం. ఇక్కడ వంద అడుగుల విస్తరణ అవసరం లేదు. దశాబ్దాలుగా ఉన్న మా నివాసాలను.. దుకాణాలను అన్యాయంగా కూల్చేస్తున్నారు. కనీసం నోటీసులు గానీ, పరిహారం గానీ ప్రకటించకుండా ఇలా చేయడం దుర్మార్గం. మాకు న్యాయం జరగకపోతే ఉద్యమం చేస్తాం'. - జీవీఎంసీ 96వ వార్డు పెందుర్తి రాచ్చెరువు ప్రాంత వాసుల హెచ్చరిక



తొలగింపుల నుంచి మినహాయించిన ఆక్రమిత ప్రభుత్వ స్థలంలోని నిర్మాణం



కనీసం నోటీసులు కూడా ఇవ్వకుండా తొలగిస్తునన దుకాణం

- పెందుర్తిలో 100 అడుగుల రోడ్డు ప్రతిపాదనపై జనాగ్రహం
- దశాబ్దాలుగా ఉన్న నివాసాలు, దుకాణాల కూల్చివేత
- నోటీసులు, పరిహారం లేకుండానే పనుల ప్రారంభం
- ప్రభుత్వ స్థలాల ఆక్రమణల్లోని భవనాలకు మినహాయింపు
- 'కూటమి'అనుచరుల ఇళ్లు, దుకాణాలకు నష్టం లేకుండా చర్యలు

పెందుర్తి: స్థానిక వెలంపేట నుంచి అయ్యప్పస్వామి ఆలయం వరకు జీవీఎంసీ చేపడుతున్న రోడ్డు విస్తరణ ప్రక్రియ తీవ్ర వివాదాస్ప దమవుతోంది. పెందుర్తి రాచ్చెరువు వద్ద రోడ్డు విస్త రణ కోసం అధికారులు చేపట్టిన చర్యలు పూర్తిగా నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని స్థానికులు ఆక్షేపిస్తున్నారు. స్థానిక టీడీపీ ప్రజాప్రతినిధి సూచన లతో అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. దశాబ్దాలుగా ఉన్న ఇళ్లను.. జీవ నోపాధి అందిస్తున్న దుకాణాలను నోటీసులివ్వకుం డా, పరిహారం ప్రకటించకుండా తొలగించడంతో బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు టీడీపీ నేత అనుయాయులు ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకుని చేపట్టిన నిర్మాణాలకు ఎలాంటి హాని తలపెట్టకుం డా రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించ డం తీవ్ర దుమారం రేపుతుంది.

రాచ్చెరువులో రచ్చ

పెందుర్తి వెలంపేట నుంచి అయ్యప్పస్వామి దేవా లయం వరకు ఉన్న రోడ్డును విస్తరించేందుకు జీవీఎంసీ రూ.4 కోట్లు విడుదల చేసింది. ముందుగా 100 అడుగుల ప్రతిపాదన కాస్తా 95 అడుగులకు కుదించారు. ఈ మేరకు రోడ్డుకు ఇరువైపులా 47.5 అడుగుల చొప్పున విస్తరణ చేపట్టాలి. దీని ప్రకారం భూ సేకరణ పక్రియను అధికారులు ఇటీవల ప్రారం భించారు. చాలామంది స్వచ్ఛందంగానే స్థలాలు ఇచ్చేందుకు ముందుకొచ్చారు. అయితే స్థానిక టీడీపీ ప్రజాప్రతినిధి, ఇతర కూటమి నాయకుల సూచనల మేరకు అధికారులు 'దారి'తప్పారు.

అసంబద్ధంగా తొలగింపులు

రోడ్డుకు ఇరువైపులా నిర్మాణాల తొలగింపులో ఒక్కో దగ్గర ఒక్కోలా అధికారుల తీరు ఉంది. పెందుర్తి నుంచి అయ్యప్పస్వామి గుడి వైపు దుకాణాలను, నివాసాలను 47.5 అడుగుల వెడల్పున తొలగింపు ప్రారంభించారు. రెండో వైపు మాత్రం కొన్ని చోట్ల 40-42 అడుగుల విస్తరణతో సరిపెట్టారు. ఇక్కడ ఇటీవల ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి నిర్మించిన భవనాలు ఉండడం గమ నార్హం. వీరంతా కూటమి అండతోనే ఆక్ర మించి, నిర్మాణాలు చేపట్టారు. అం దుకే వారి నిర్మాణాలకు ఇబ్బంది లేకుండా అధికా రులు చర్యలు చేపట్టడం వివాదాస్పదంగా మారిం ది. మరోవైపు ఇక్కడ వంద అడుగుల రోడ్డు విస్తరణ అవసరం లేదని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికై నా ఉన్నధికారులు స్పందించి విస్తరణ ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించి.. నిబంధనల మేరకు తమకు న్యాయం చేయాలని రాచ్చెరువు ప్రాంత వాసులు కోరుతున్నారు.



మేం రోడ్డున పడతాం

రోడ్డు విస్తరణ వలన మాకు మేలు జరుగుతుందని అనుకున్నాం. కానీ ఏకంగా మా ఇళ్లే పోతున్నాయంటే మా పరిస్థితి ఏంటి. 100 అడుగుల రోడ్డు విస్తరణ ప్రతిపాద నపై ప్రభుత్వం పునరాలోచించాలి. స్థానిక ప్రజాప్రతి నిధులు, ఉన్నతాధికారులు మాకు న్యాయం చేయాలి.

\- పి.నూకాలమ్మ(దేముడమ్మ)



విస్తరణతో నష్టపోతున్నాం

మా ప్రాంతంలో రోడ్డు విస్తరణ జరిగితే మాకు ఇష్టమే. 100 అడుగుల రోడ్డు అంటే మా ప్రాంతమే మిగలదు. నష్టం చేకూర్చే అభివృద్ధి మాకు వద్దు. భూ సేకరణ నోటీసులు ఇవ్వకుండా.. నష్టపరిహారం తేల్చకుండా భవనాలు తొల గిస్తున్నారు. మాకు ఇబ్బంది లేని నిర్ణయాలు తీసుకోవాలి.

\- పెతకంశెట్టి జగదిలక్ష్మి



ఇదెక్కడి దారుణం

దశాబ్దాలుగా ఈ ప్రాంతంలో రోడ్డు పక్కన మా సొంత స్థలాల్లో దుకాణాలు పెట్టుకుని బతుకుతున్నాం. ఇప్పుడు అవసరం లేకపోయినా రోడ్డు విస్తరణ చేసి మమ్మల్ని రోడ్డున పడేస్తున్నారు. మాకు సమాచారం ఇవ్వకుండా భవనాలు తొలగిస్తున్నారు. ఇదెక్కడి దారుణం.

\- పి.అప్పలనర్సమ్మ



ఎవరి లబ్ధి కోసం?

రోడ్డు విస్తరణ పనుల్లో ఎక్కడా నిబంధనలు పాటించలేదు. ఓ వైపు రోడ్డును 47.5 అడుగులు, మరోవైపు 40 అడుగులు మాత్రమే సేకరిస్తున్నారు. ఇది ఎవరికి లబ్ధి చేకూర్చడానికి? ఉన్నతాధికారులు ప్రజాభిప్రాయం తీసుకుని పనులు ప్రారం భించాలి. లేకపోతే ఉద్యమం తప్పదు.

\- అనంత్

గురుకుల ప్రవేశాలకు దరఖాస్తులు

- 5వ తరగతి, ఇంటర్ ఫస్టియర్‌లో ప్రవేశాలు



సమన్వయకర్త డాక్టర్ ప్రభావతమ్మ

సబ్బవరం: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి 5వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశాల కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఉమ్మడి జిల్లాల గురుకుల విద్యాల యాల సమన్వయకర్త డాక్టర్ సి.ప్రభావతమ్మ తెలి పారు. స్థానిక గురుకుల పాఠశాలలో సోమవారం ఆమె మీడియాతో మాట్లాడారు. విశాఖ జిల్లాలోని మధురవాడ, మేఘాద్రిగెడ్డ, శ్రీకృష్ణాపురం, అనకాప ల్లి జిల్లాలోని కోనాం, నర్సీపట్నం, కొక్కిరాపల్లి, తాళ్లపాలెం, నక్కపల్లి, గొలుగొండ, దేవరాపల్లి, సబ్బవరం కలిసి మొత్తం 11 పాఠశాలలో ప్రవేశాలు కలి ్పంచనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తిగల విద్యార్థినీ విద్యా ర్థులు వచ్చే నెల 6వ తేదీ మధ్యాహ్నం 12 గంటల్లోగా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. వివరాలకు సంబం ధిత వెబ్‌సైట్, ఫోన్ నెంబర్ 0891 2799641లో లేదా, దగ్గరలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలను సంప్రదించాల్సిందిగా కోరారు.

డిమాండ్ల సాధనకు అంగన్‌వాడీల నిరసనాగ్రహం



ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగిన అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు

సబ్బవరం: అంగన్‌వాడీల సమ్మె కాలపు ఒప్పం దాలను అమలు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని అంగన్‌వాడీలు డిమాండ్ చేశారు. స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదురుగా ప్రాజెక్టు పరిధి అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు సోమవారం పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఆం దోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సిటు) జిల్లా కోశాధికారి వీవీ రమణమ్మ, సిటు జిల్లా ఉపాధ్య క్షుడు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ అంగ న్‌వాడీలకు వేతనాలు పెంచాలని ,గ్రాట్యుటీ అమలు చేయాలని, మినీ సెంటర్లను మెయిన్ సెం టర్లుగా మార్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పేద గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలకు అనేక సేవలందిస్తూ, అంగన్‌వాడీ సెంటర్ల నిర్వహణకు రకరకాల పెట్టుబడులు పెడుతున్నారని పేర్కొ న్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా అంగ న్‌వాడీలకు వేతనాలు పెరగలేదన్నారు. కార్యక్రమం లో రైతు సంఘం నాయకులు ఉప్పాడ సత్యవతి, తోపుడు బళ్ల సంఘం నాయకులు గొరేష్, అంగన్ వాడీల సంఘం కార్యదర్శి ఎం.రమణి, ఉపాధ్యక్షు రాలు బి.రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

త్వరితగతిన రైతు రిజిస్ట్రీ

సబ్బవరం: సంక్షేమ పథకాల అమలు కోసం తీసు కొచ్చిన రైతు రిజిస్ట్రీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని మండల వ్యవసాయ అధికారి పోతల సత్యనారాయణ తెలిపారు. మండలంలోని పైడి వాడ గ్రామంలో నిర్వహిస్తున్న ఈ ప్రక్రియను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 8,300 మంది రైతులు ఉండగా ఇప్పటి వరకూ 17 రైతు సేవా కేం ద్రాల ద్వారా సుమారు 3 వేల మంది రైతులకు ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యిందన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతి రైతుకు గుర్తింపు కార్డు వస్తుందని, ఈ కార్డు ద్వారానే రైతులు ప్రభుత్వం అందిస్తున్న పథకాల లబ్ధిని పొందగలరని పేర్కొన్నారు.



పైడివాడలో రైతు రిజిస్ట్రీని పరిశీలిస్తున్న ఏవో సత్యనారాయణ

ఘనంగా రామలింగేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం



వడ్డన చేస్తున్న కార్పొరేటర్ వసంత

పెందుర్తి: చినముషిడివాడ సమీపంలోని ఉడా కాలనీ ఉమా సహిత రామలింగేశ్వరస్వామి ఆలయ దశమ వార్షికోత్సవం సోమవారం ఘనంగా జరిగిం ది. ఉదయం స్వామివారికి అభిషేకాలు, విశేష పూజలు చేశారు. అనంతరం కల్యాణం వైభవంగా నిర్వహించారు. మధ్యాహ్నం అన్నసమారాధనను కార్పొరేటర్ శానాపతి వసంత ప్రారంభించారు. దాదాపు 2 వేల మంది అన్నప్రసాదం స్వీకరిం చారు. సాయంత్రం తీర్థం సందడిగా సాగింది. బాలనాగమ్మ బుర్రకథ ఆకట్టుకుంది. స్థానిక నాయ కులు శానాపతి శంకర్రావు, అయిత సింహాచలం, అవగడ్డ అప్పలనాయుడు, కాలనీ పెద్దలు పాల్గొ న్నారు.

టొరెంటో ప్రమాదంపై ఆర్డీవోకు వినతి



ఆర్డీవోకు వినతిపత్రం అందిస్తున్న సిటు నాయకులు

పరవాడ: జేఎన్ ఫార్మాసిటీలోని టొ రెంటో పరిశ్రమలో ఆదివారం జరిగిన ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపి, చర్యలు తీసుకోవాలని సీఐ టీయూ జిల్లా ఉపా ధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ, జిల్లా కోశాధికారి వి.వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు అనకాపల్లి ఆర్డీవో సుధాకర్‌ను సోమవారం కలిసి వినతిపత్రం అందించారు. పరిశ్రమలో భద్రతా ప్రమాణాలు పాటించని కారణంగా పి.రామకృష్ణ, జె.బసవేశ్వరరావు అనే కాంట్రాక్టు కార్మికులు అస్వ స్థతకు గురై, ఆస్పత్రి పాలయ్యారని ఆరోపించారు. కార్మికులకు మాస్కులు ఏర్పాటు చేయకపోవడం దారుణమన్నారు. అస్వస్థతకు గురైన కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు చేపట్టాల న్నారు. ప్రమాదానికి కారణమైన యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రజాధనం దుర్వినియోగం చేస్తే సహించం



రోడ్డు విస్తరణ పనులు పరిశీలిస్తున్న వైఎస్సార్‌సీపీ నేత శరగడం చినఅప్పలనాయుడు, స్థానికులు

- వైఎస్సార్‌సీపీ నేత, మాజీ కార్పొరేటర్ శరగడం చినఅప్పలనాయుడు

పెందుర్తి: అభివృద్ధికి మేం వ్యతిరేకం కాదు. కానీ ప్రజలకు నష్టం చేకూరుస్తూ.. అవసరం లేని చోట ప్రజాధనం దుర్వినియోగం చేస్తే మాత్రం చూస్తు ఊరుకోబోమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ కార్పొరేటర్ శరగడం చినఅప్పలనా యుడు హెచ్చరించారు. పెందుర్తి రాచ్చెరువు వద్ద జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక కార్పొరేటర్ సూచనలతోనే అధికారులు రాచ్చెరువు ప్రజలకు అన్యాయం చేస్తు న్నారని ఆరోపించారు. 100 అడుగుల రోడ్డు విస్త రణ ఇక్కడ ఎందుకని ప్రశ్నించారు. స్థల సేకరణలో ప్రజలకు నోటీసులు, పరిహారం ప్రకటన లేద న్నారు. ఓ వైపు 47.5 అడుగులు.. మరోవైపు 40 అడుగుల విస్తరణ ఎవరి ప్రాపకం కోసం చేస్తున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వ హయాంలో ఎక్కడ అభివృద్ధి చేసినా ప్రజామోదం తోనే చేశామని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం లో ప్రజాప్రతినిధులు తమ జేబులు నింపుకో వాలనే దురాశతో పనులు చేస్తున్నారని ఆరోపిం చారు. ఇక్కడి పరిస్థితిని జీవీఎంసీ కమిషనర్, మేయర్‌కు వివరిస్తామని స్థానికులకు భరోసా ఇచ్చారు. తమకు న్యాయం చేయాలని స్థానికులు ఆందోళన చేపట్టారు. వైఎస్సార్‌సీపీ నేత గొర్లె రామునాయుడు, రాచ్చెరువు పెద్దలు పాల్గొన్నారు.

115 మందికి స్పోర్ట్స్ కిట్ల పంపిణీ

పెందుర్తి: నాంది ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెందుర్తి మండలం చింతలగ్రహారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్లు అందిం చారు. సోమవారం పాఠశాలలో జరిగిన కార్యక్ర మంలో సంస్థ ప్రతినిధులు మొత్తం 115 మంది విద్యార్థులకు ఈ కిట్లు పంపిణీ చేశారు. హెచ్ఎం నాగమణి, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ నూకరాజు, గ్రామపెద్దలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



స్పోర్ట్స్ కిట్లతో విద్యార్థులు

20న ద్విచక్ర వాహనాల వేలం

పెందుర్తి: స్థానిక పోలీస్ స్టేషన్లో పలు కేసుల్లో స్వాధీనం చేసుకున్న 8 ద్విచక్ర వాహనాలను ఈ నెల 20న వేలం వేయనున్నట్లు పెందుర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె.వి.సతీష్‌కుమార్ సోమవారం ఓ ప్రక టనలో తెలిపారు. ఏపీ 31ఏక్యూ 0800, ఏపీ 32సి 5585, ఏపీ 32ఎ 3119, ఏపీ 32ఎ 1962, ఏపీ 30ఇ 6016, ఏపీ 37ఆర్ 9978, ఏపీ 05ఎఫ్ 9104, ఎం హెచ్ 43టి 0982 రిజిస్ట్రేషన్ నంబర్లు కలిగి ఉన్న ఈ ద్విచక్ర వాహనాలు పలు కేసుల్లో స్వాధీనమై, చాలా ఏళ్లుగా స్టేషన్ ఆవరణలో ఉంచామన్నారు. ఇవి మరింతగా పనికిరాకుండా పోయే పరిస్థితి ఉం డటంతో మండల మెజిస్ట్రేట్, తహసీల్దార్ ఉత్త ర్వుల వాటికి బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు సీఐ వెల్లడించారు. ఆసక్తిగల వారు, 20వ తేదీ ఉదయం పెందుర్తి పోలీస్ స్టేషన్ ఆవరణలో జరిగే వేలం పాటలో పాల్గొనవచ్చన్నారు.

రామచంద్రమ్మ పండగ నేడు

- విద్యుత్ దీపాలు, భారీ సెట్టింగ్‌లతో ముస్తాబు
- ఉత్సవంలో భాగంగా పలు పోటీలు

పరవాడ: వాడచీపురుపల్లి శివారు గ్రామాల ప్రజల ఆరాధ్య దైవం రామచంద్రమ్మ పండగ మహోత్సవాలను మంగ ళవారం ఘనంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ విస్తృత ఏర్పాట్లు చేసింది. దలాయిపాలెంలో కొలువుదీరిన రామచం ద్రమ్మ అమ్మవారి ఆలయాన్ని రంగు రంగుల విద్యుత్ తోరణాలు, పూలతో అలంకరించారు. ఉమ్మడి జిల్లాల నుంచి భక్తులు మంగళవారం వేకువ జాము నుంచి అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. సాయంత్రం సతకంపట్టు వద్ద అమ్మవారి రథం ఊరేగింపు భారీ ఎత్తున నిర్వహిస్తారు. డప్పు వాయిద్యాలు, నేల డ్యాన్సులు, చిడ తలు, తప్పెటగుళ్ల కోలాహలం మధ్య పండగ ఊరేగింపు సం దడిగా జరగనుంది.

పటిష్ట ఏర్పాట్లు.. ప్రత్యేక అలంకరణలు

అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తుల కోసం ఆలయం ముందు బారికేడ్లు, షామియానాలను నిర్మించారు. ఉచిత ప్రసాదం, తాగునీరు, మజ్జిగ వంటివి అందించేందుకు ఏర్పాట్లు చేశారు. వాడచీపురుపల్లి, దలాయిపాలెం శివారు గ్రామాల్లో రంగు రంగుల విద్యుత్ తోరణాలతో పురవీధులను అలంకరించారు. వాడచీపురుపల్లిలో సంతబయలు, మెయిన్ రోడ్డులో ఏర్పాటు చేసిన భారీ సెట్టింగులు, ముఖ ద్వారాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రాత్రికి డ్యాన్స్ బేబీ డ్యాన్స్, ప్రముఖ ఈవెంట్స్ నిర్వాహకుల ప్రత్యేక కార్యక్రమాలు, రేలా రే రేలా, హాస్యవల్లరి, బుర్రకథ తదితర సాంస్కృతిక కార్యక్ర మాలు అలరించనున్నాయి. భారీ బాణ సంచా వెలుగుల మధ్య అమ్మవారి అనుపు మహోత్సవాన్ని వైభవంగా జరపను న్నారు. పండగ మహోత్సవంలో భాగంగా మూడు రోజులుగా నిర్వహిస్తున్న బాల్ బ్యాడ్మింటన్, షటిల్, చిడతలు, ఓపెన్ వాలీబాల్ తదితర పోటీలు నిర్వహించారు.





ప్రత్యేక అలంకరణలో రామచంద్రమ్మ అమ్మవారు, పూలతో అలంకరించిన ఆలయ ముఖద్వారం